# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల
## (రి.నెం.748/టి.డి)
## సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

**COMPLAINT NO.85**

**దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: సామల గోవర్థన్రెడ్డి, దన్నారం, రంగారెడ్డి**

విషయము : 2025-2026 ఆర్థిక సంవత్సరానికి కొరకు Discom లు CESS లు ప్రతిపాదించిన ఆర్థిక అవసరాలు మరియు ధరల ప్రతిపాదనలు మరియు వారు తెలియపరిచిన సేవల విషయములో సలహాల గురించి.

**సమస్య – సలహా**

| క్ర. సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | విద్యుత్ స్తంబాల DTR ల రవాణానలో అనుభవం లేని రైతుల చే గవిస్తున్న అదికారులు, కాంట్రాక్టర్ ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని శిక్షింప చేసి అసువులు బాసిన రైతు కుటుంబాలకు తగిన పరిహారం ఇప్పించవలసిందిగా కోరుతున్నాము. | సెస్ లిమిటెడ్ సిరిసిల్ల పరదిలో 5 స్వంత వాహనాల ద్వారా DTR ల ను మా సిబ్బంది ద్వారా మాత్రమే రవాణా చేయుచున్నాము మరియు కాంట్రాక్టర్ ద్వారా రైతుల ప్రమయం లేకుండానే ఇతర సామగ్రి స్టోర్ నుండి రవాణా చేస్తున్నాము. |
| 2 | Poles వేయక, కండక్టర్ లగకుండానే, DTR బిగించకుండానే DD లు చెల్లించి అప్లై చేసుకున్న రైతాంగానికి సంబందించిన కనెక్షన్ లు రిలీస్ చేసి మెటీరీయల్ మొత్తాన్ని ప్రక్కదారి పట్టించి అక్రమాలు చేస్తున్న అధికారుల కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించాలి. | సెస్ పరిదిలో DD లు చెల్లించిన రైతులకు సంబందించిన మెటేరియల్ లో అట్టి రైతులకు మాత్రమే లైన్ వేయుటకు వినియోగిస్తున్నాము. అయిననూ ఎవరైనా అదికారులు మెటీరీయల్ ను పక్క దారి పట్టించినచో తగిన ఆదారాలతో పరిపాలన సంచలకులు గారికి ఫిర్యాదు చేసినచో అట్టి సిబ్బంది క్రమశిక్షణా చర్యలు చేపట్టబడును. |
| 3 | Discom ల Corporate Office కంట్రోల్ ఉండి పనిచేసిన 1800 425 3600, 1800 425 0028 number ల ద్వారా రైతు వినియోగదారుల విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించాలి. | సెస్ యొక్క టాల్ ఫ్రీ నెం.18004250114 అమలులో ఉంది. |
| 4 | AGL సరఫరా కొరకు రైతాంగం అప్లయి చేసుకునేటప్పుడు Irrigation Source Bore Well or Open Well ఏ Source అనేది అప్లికేషన్ లో వ్రాయమంటారు. ఈ రెండు Source లేకుండా స్థానిక నీటి వనరులు, కాలువలు, వాగులు ఇలా రకరకలుగా ఉంటాయి. కావున Water Source ను particularxe metion చేయక ఉంది అని తెలియబరిస్తే సరిపోతుంది.అప్లికేషన్ ప్రోఫార్మను మార్చవలసిందిగా కోరుచున్నము. | ఇట్టి విషయము పరిశీలనలో ఉంది, Discoms యొక్క నిర్ణయాన్ని బట్టి సెస్ లిమిటెడ్ సిరిసిల్ల లో కూడా అమలు చెయ్యబడుతుంది. |
| 5 | C.G.R.F సమావేశాల సమాచారం Independent Member కు కూడా ఒక రోజు కన్న తక్కువ సమయం వుండగా (గంటల) తెలియజేస్తున్నారు. వినియోగదారులకు తెలియకుండా జాగ్రత్తపడి మమ: అనిపిస్తున్నారు. ప్రతి నెల ఎన్ని సమావేశాలు | సెస్ లిమిటెడ్ సిరిసిల్ల పరదిలో CGRF సమావేశాలకు సంబందించిన సమాచారం ముందుగానే పత్రికా ప్రకటన ద్వారా మరియు లోకల్ టివి లలో ప్రచారం చేస్తున్నాము. |

| | | |
|---|---|---|
| | పెట్టవచ్చు, ఎన్ని పెడుతున్నారు? మిగతా సమయం ఏమి చేస్తున్నారో కూడా E.R.C. వారు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి. | |
| 6 | Regulation 4 of 2013 – DTR వరకు Discom ల బాధ్యత అని ఉంది. కానీ ప్రతి Agl Estimation DTR HT Line Include చేసి ORC చెల్లించమంటున్నారు. DTR, HT Line Estimation లో చేర్చడం వల్ల పెరిగిన ధరల కారణంగా Estimate రూ. లు లక్షల్లో అయి O.R.C. చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతుంది. ప్రతి కనెక్షన్ కు ఎక్కువకు ఎక్కువ 3 poles దానికి సంబందించిన మెటీరీయల్ ఇచ్చి కనెక్షన్ రిలీజ్ చేస్తూ, వినియోగదారునికి వాడిన మొత్తం సామాను వివరాలతో లెటర్ ఇవ్వాలి. Estimate లో సమానుకు వ్యత్యాసం తెలియడమే కాకుండా పారదర్శకంగా కూడా ఉంటుంది. | ప్రస్తుతం విద్యుత్ సరఫరాకు అప్లికేషన్ చేసుకున్న వినియోగదారుల నుండి Regularisation 4 of 2013 లోని 6 వ క్లాజ్ ప్రకారం ఛార్జీలు వసూలు చెయబడుతున్నవి ,వినియోగదారునికి estimate లోని మెటీరీయల్ వివరాలు తెలియజేయుటకు తగిన ఏర్పాట్లు చేస్తాము. |
| 7 | అన్నీ ధరలు పెరుగుతున్నందున విద్యుత్ టారిఫ్ కూడా నహేతుకంగా  లెక్కల కట్టి సరిచేయాలి. ఇంధన ధరలు సమీక్ష చేసి ఎప్పటికప్పుడు సర్దుబాటు చేయాలి. | విద్యుత్ టారిఫ్ పెంపు అనునది గౌరవ తెలంగాణ రెగ్యులేటరీ కమిషన్ వారి పరిది లోని అంశాలు కమిషన్  వారు నిర్ణయించిన దరలనే సెస్ పరిధిలో అమలు చేస్తున్నాము. |
| 8 | కేంద్ర, రాష్ట్ర (రక్షణ) ప్రభుత్వాల ఉద్యోగుల వేతనాలను ఆధారంగా చేసుకొని Discom ల ఉద్యోగస్తుల వేతనాలను సరిచేయాలి. ఎక్కువ వేతనాలు ఉంటే తగ్గించాలి. ఆర్టిజన్ ఉద్యోగులకు, క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నవారికి వేతనా పెంచాలి.<br>P.R.C. అమలును కేంద్ర, రాష్ట్ర లేదా (రక్షణదళాల) మాదిరిగా అమలు చేయాలి. నష్టపోతున్న Discom ల నుండి అధిక వేతనాలు ఇవ్వడం Discom లకు ఆత్మహత్య సదృశ్యం అవుతుంది. Discom లు ఈ కారణంగా (ప్రైవేటీకరణకు కూడా అవకాశం ఉంది. వినియోగదారుల నుండి ముక్కుపిండి వసూలు చేసిన సొమ్మును కొంత మందికి అత్యధికంగా చెల్లించి వినియోగదారుల ఉసురు పోసుకోరాదని కోరుచున్నాము. | రాష్ట్ర ప్రభుత్వం వేతన సవరణ కమిషన్ న నియమిస్తుంది. వేతన సవరణ కమిషన్ వారి సిఫారును మెరకు ప్రభుత్వం వారు వేతన సవరణ ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు , అట్టి వేతనాలలో సవరణ మాత్రమే విద్యుత్ సంస్థలకు అమలు జరుగుతుంది. |
| 9 | Discom లు వేస్తున్న LT, HT Line లను దారుల వెంట మరియు హద్దుల వెంట వేయాలి.. పొలం నడి మధ్య నుండి వేయరాదు. ఉన్నవి సరిచేయాలి | కొత్తగా వేసె LT,HT లైన్ లను దారుల వెంటనే వేస్తున్నాము, పొలం నడి మద్యలో ఉన్న LT,HT లైన్ లను దశల వారీగా సరిచేస్తాం. |
| 10 | Transco వారు వేస్తున్న అన్ని Line లు Procedure follow కాకుండా వేస్తున్నారు. రైతుల భూములకు సరియైన నష్టపరిహారం ఇవ్వడం లేదు. దాని పైన, వేసిన Line ల పైన E.R.C. వారు Enquiry చేసి<br>భూ యజమనుల హక్కులను హరించి కాంట్రాక్టర్లకు లాభం చేస్తున్న అధికారులను శిక్షించాలి. భూయజమానులకు సరియైన నష్టపరిహారం ఇప్పించాలి. | ఇట్టి  అంశం TGTRASCO పరదిలోనిది. |

| | | |
|---|---|---|
| 11 | Airport లను Railway మరియు Bus stand Category నుండి తొలగించి ప్రత్యేక Commerical Category చేయాలి. End Consumption ఆధారంగా Tariff నిర్ణయించాలి. Railway మరియు RTC ప్రభుత్వ రంగంలో ఉండి ప్రజాసేవ చేస్తున్నారు. Airport (GMR) Parking Fee, Tea, Snacks సామాన్యుడు భరించలేని స్థితిలో ధరలు ఉన్నాయి. కావున వారి ధరల వలే విద్యుత్ Tariff కూడా ఉండలి. విలాసవంతమైన హొటల్లు, జ్యువెల్లరీ షాప్స్, మద్యం షాప్లు వ్యాపారాలు చేస్తున్నందుకు దానికి తగినట్లుగా Tariff ఉండాలి. ప్రభుత్వ రంగం కాకుండా ప్రైవేంట్ రంగంలో ఉండి ప్రయాణీకులకు సేవ చేస్తున్న రవాణా సంస్థలు కూడా ప్రస్తుతం ఉన్న రవాణా Tariff'ను వర్తింపజేస్తారా వివరణ ఇవ్వాలి. | Airport లను ప్రత్యేక కమర్షియల్ క్యాటగిరి గా నిర్ణయించడం అనునది గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారి పరదిలోని అంశము. గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారు Airport లను ప్రత్యేక కమర్షియల్ క్యాటగిరి గా పరిగణించి. Tariff ఆదేశాలు జారీ చేసినచో అట్టి ఆదేశాలు ప్రకారం Airport లు ప్రత్యేక క్యాటగిరి కింద పరిగణించబడును. |
| 12 | Agl సరఫరాకు Unit Cost ఎంత ఖర్చు అవుతుందో తెలియజేయాలి. రైతాంగంపై ప్రేమతో యూనిట్ కు ఎంత ఛార్జ్ చేస్తున్నారు కూడా తెలియజేయాలి. Agl వినియోగ బిల్లు ప్రభుత్వం ఎంత చెల్లించింది ఎంత బాకీ ఉన్నదో కూడా తెలియజేయగలరు | ప్రభుత్వం వారు గృహ మరియు వ్యవసాయ విద్యుత్ నకు టారిఫ్ సబ్సిడీ ని మంజూరు చేశారు. 2022-23 రూ.208.28 కోట్లు<br>2023-24 రూ.328.35 కోట్లు<br>2024-25 రూ.343.12 కోట్లు<br>ఇందులో సెస్ కు రూ.174.05 కోట్లు రావలసి ఉంది. |
| 13 | H.T. Lift Irrigation సంవత్సర వినియోగం ఎంత? బిల్ ఎంత చెల్లించారు? | సెస్ పరదిలో HT Lift Irrigation సర్వీసులు లేవు. |
| 14 | విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్లకు సరఫరా చేసే విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్నప్పటి ధర కన్నా రాత్రి వేళల్లో డిమాండ్ లేనప్పటి ధర తగ్గించి ఇస్తే రవాణా వాహనాలపై ఆధారపడి బడుగు బలహీన కార్మికులకు లాభం జరుగుతుంది. రాత్రి వేళల్లో Tariff తక్కువగా ఉన్న సమయంలో ఛార్జింగ్ చేసుకునే వారు లాభం పొందడమే కాకుండా విద్యుత్ డిమాండ్ Non-Peak Hours పెంచుతారు. | గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారి టారిఫ్ ఆదేశాల ప్రకారం అమలు చేయబడుచున్నది. |
| 15 | రైతు వారీగా పోషించుకునే పశుసంపదకు (వ్యవసాయ అనుబంధ సేంద్రీయ ఎరువుల కొరకు) వ్యవసాయ ఉచిత విద్యుత్ కనెక్షన్ ఉన్న చోట పశుపోషణకు కూడా ఉచితంగా విద్యుత్ను వాడుకునే అవకాశం ఇవ్వాలి. | ఇట్టి విషయం లో గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారి టారిఫ్ ఆదేశాల ప్రకారం అమలు చెయ్యబడును. |
| 16 | అతి తక్కువ వేతనాలతో సేవ చేస్తున్న ఆర్.టి.సి. వారిని, నిజాయితీగా పని చేస్తున్న Texmo వారిని ఇతరులను ఆదర్శంగా తీసుకొని వారినుండి స్ఫూర్తి పొంది డిస్కమ్లు వారు కూడా పనిచేయాలని కోరుతున్నాను. | తెలంగాణ రాష్ట్రం లోని అన్నీ విద్యుత్ సంస్థలలోని అన్నీ తరగతుల ఉద్యోగులు ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయుటకు రేయింబవలు తమ ప్రాణాలకు తెగించి పని చేస్తూ, రాష్ట్రం లోని అన్నీ తరహాల విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నారు. మరియు రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రతిష్టాత్మకమైన పథకం 24 గంటల విద్యుత్ సరఫరా లో అంతరయాలు లేకుండా |

| | | |
|---|---|---|
| | | వ్యవసాయ రంగానికి కూడా నిరంతరాయ విద్యుత్ ను అందిస్తున్నాము. |

పరిపాలనా సంచాలకులు

సెస్ లి॥ సిరిసిల్ల